మాత్రం కొదువలేకుండా ఉంది వీరిచేత- అశ్రద్ధ వల్ల బీళ్ళుగా మారిపోయిన ఎన్నోవేల ఎకరాలను సాగుచేయిస్తే ఫలితం ఎంతైనా ఉంటుంది ఇస్రాయిలులోని జ్యూలు వారి ఎడారిభూములను పండ్లతోటలుగాను, పచ్చటి పైరు భూములుగాను మార్చకలిగినప్పుడు, సారవంతమైన నేలను దున్ని పండించుకోవడానికి మనకేం ఆటంకం ఉంటుంది? దృఢనిశ్చయంతో ప్రయత్నిస్తే మనం తప్పక కృతకృత్యులం కాగలం.

("నేషనల్ హెరాల్డు" నుండి)

# క్షణంలోపగం

"శారద"

అంతా అయిపోయింది. చలిమీద బూడిద కూడా మిగలకుండా నదుల్లో కలిపాం. కాస్తా కూస్తా మిగిలివున్న ఆదర్శాలుకూడా నిన్న కాంగ్రెస్ కేంద్రకార్య వర్గం తీర్మానంతో ఊడ్చుకు పోయినాయి' అని విలపించాడు వివేకరావు ఆంధ్రరాష్ట్రంతో. గాంధిగార్ని ఎన్నెన్ని సార్లు ఏవి పనులలో ఉపయోగించాం. చివరికి ఈ విషయంలోనూ వార్ని ఉదహరిస్తేనే మనశ్శాంతి. ఉత్తరాదివారు మనకి ధర్మకర్తలైనారు. రక్షణకర్తృత్వం నెత్తిన వేసుకున్నారు, నైరృతీ ఆఫ్రికామీద మలాన్ ధర్మకర్తృత్వంలా, బలవంతంగా. వహ్వా! అయితే ఇదంతా మళ్ళీ డెమొక్రసీ పేరిటే జరగటంలో ఉంది మజా. ఈ లెక్కన ఏది ప్రజాస్వామికం కాదో నీకు బోధపడక పోవొచ్చు

అన్నీ, అందరికీ ఎల్లప్పుడూ బోధపడాలని నియమ మేమీలేదు అన్నట్టు మనకి రైలు ప్రమాదాలన్నీ అవసరం అవుతున్నాయా? 'మాట మాట్లాడితే ప్రతివాడు పంజాబ్ మెయిల్ ప్రమాదం అని, కాశ్మీర్ మెయిల్ ప్రమాదమనీ ప్రభుత్వాన్ని సతాయించడం ఏమీ బాగోలేదు. మంత్రులేమైనా రైళ్ళని డ్రైవ్ చేస్తున్నారా? బాధ్యత ప్రత్యక్షంగా వాళ్ళకుండటానికి? ఐనా వాళ్ళూ శక్తివంచన లేకుండా సానుభూతులు విశ్రాంతిలేకుండా చచ్చిన వాళ్ళకి బతికున్న వాళ్ళకి అందిస్తోనే వున్నారు. రైళ్లు పట్టాల మీద నడిచినంతకాలమూ, మనిషికి ప్రాణం ఏనాటికో ఓనాటికి పొయ్యే తీరాలనే నియమం ఉన్నంతకాలమూ ఈ ప్రమాదాలుండనే ఉంటాయి అని ప్రజలు గుండెరాయి చేసుకోవాలని విశ్వనరావు ప్రత్యేక ప్రకటన చేసాడు. అందులో ఇంకో విషయంగూడా హెచ్చరించాడాయన: ఇలాగే రైలు ప్రమాదాలని! అని ప్రభుత్వాన్ని ఊరికే వేధిస్తూ ఉంటే ప్రభుత్వం రైళ్లుంటం వల్లనేకదా ప్రమాదాలు? అని భావించి వాటిని రద్దుచెయ్యవచ్చును' అన్నాడు.

అంటాడు. ఇంకా ఎన్నైనా అంటాడు. తన కథలకి రెమ్యూనరేషన్‌గా, పత్రికవాళ్ళు ఫ్రీ లిస్టులో అతడ్ని చేర్చి ప్రతీ సంచిక పంపగల మన్న వార్త వినగానే విశదరచయిత (గుండె బలం బొత్తిగా లేనివాడు) సంతోషంతో ఆవురుమని చచ్చాడు. ఈ 6 అవుసుల కాలంలో ఒకడు పోయినా పోయినట్టే! అన్నాడు శితారావు, తర్కశాస్త్రం వుపయోగించి.

ఆఫ్ఘాన్ భూకంపాల్ని అటంశక్తితో ఆపించటం గురించి కేంద్రప్రభుత్వం ఆలోచిస్తోందని అనధికారవార్త, కాని అమెరికా అప్పు ఇవ్వనందిట. యుద్ధాలకైతే అటుని 'ఊరికేనే' ఇస్తారట కాని, ఇలాంటి దుర్వినియోగాలకి డాలర్ శక్తిని ఉపయోగించటం సెనేట్ ఒప్పుకోదని ఎదురు వర్తమానం.

వర్తమానం అంటే లేఖ. అంటే? ఎదట చెప్పలేనిదాన్ని కాయితంమీద పెట్టి ఆ అవతల వాడికి పంపటం గావునన్నారు మా 'త్రిలోక' ఎడిటర్. ఆయనకి అలవాటు అది. ఎవటుబడితే బాధ. యుద్ధం.

కాశ్మీర్‌లోనో, ఇంకోచోటనో, దూర ప్రాచ్యంలో యుద్ధం అంటూ కొత్తగా వెలవక పోతే, అమెరికన్ ఆర్థికశక్తి దెబ్బతింటుందనీ, అద్యతనభావిలో యుద్ధం వొస్తే తప్ప అమెరికా వారికి నిరుద్యోగంపోదని ఒక సెనేటరు అంచనా వేసాడు. ఈ అంచనాను భారత, పాకిస్తాను, ఇండోనీషియా, ప్రభుత్వాలు సానుభూతితో పరిశీలిస్తున్నాయన్న వార్త ధృవపడలేదు.